
మనం
కడప | అన్నమయ్య

## జనసేన పార్టీ నాయకుడు అనుగోలు రత్నం కలిసిన అతికారి క్రిష్ణ

రాజంపేట మే9 (మనం న్యూస్) జనసేన పార్టీ నాయకుడు అనుగోలు రత్నం రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వైకాపా ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు


## రాజంపేట టిడిపి నేతలు





రాజంపేట మే 9(మనం న్యూస్): వైకాపా ఫేక్ ప్రచారాలు నమ్మొద్దని రాజంపేట - టిడిపి నేతలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ సొంత పైత్యంతో ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్నారా.... నిత్యం ప్రజలకు ఎవరు అందుబాటులో ఉన్నారు. ఎవరు నిరంతరం ప్రజల్లో ఉన్నారు అనేది ప్రజలకు బాగా తెలుసు. నిజంగా పని చేయకపోతే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు పార్టీకి ఒక శాతం కూడా పనిచేయని వారితో పార్టీకి చేటు, పెయిడ్ ఆర్టికల్స్‌తో డబ్బులు పోవడం తప్ప ఒరిగేదేమీ లేదు. ఎవరు ఎలాంటి వారో ఎవరు కబ్జాలు చేశారో, ఎవరు అవినీతికి పాల్పడ్డారు అనేది ప్రజలకు స్పష్టంగా తెలుసు. శునకానందం కోసం అడ్డదారులు తొక్కితే ఆ దారి వారి పతనానికి నాంది పలుకుతుంది.లి పార్టీలోనే ఉంటూ పార్టీనే భ్రష్టు పట్టించే వ్యవహారాలు చేస్తున్నారు. చంద మామ కథలు,అబద్ధపు ప్రచారాలు నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదు.ప్రతిపక్ష పార్టీగా వైసిపి ఎన్ని ఆరోపాలను చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.సీనియర్ నాయకులు అంటూ టిడిపిలో ఉంటూ వైసీపీకి సహకరించేలా వ్యవహరిస్తే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయి. కొందరు నాయకులు తమ స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ప్రయత్నిస్తే ప్రజలే బుద్ధి చెప్తారు. పార్టీ అధిష్టానం అన్ని గమనిస్తుంది, అందుకే టిడిపి ఇన్చార్జ్‌గా నమ్మకమైన వ్యక్తిని నియమించుకుంది. అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తే అక్షింతలు పడతాయని సోషల్ మీడియాలో చిల్లర రాతలు, పెయిడ్ ఆర్టికల్స్‌లో వేయిస్తే అంతే దీటుగా సమాధానం చెప్పాల్సింది ఉంటుంది. మొత్తానికి పనికిమాలిన పని లేని వారు ప్రజలను బాబోయ్ పులి కథలు చెప్పి నమ్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.


పిచ్చి తుగ్లక్లు ఇంతవరకు చెప్పిన మాటలు విని ప్రజలు కూడా నిజాలను తెలుసుకొని అభివృద్ధి గురించి ఆలోచిస్తూ మన రాజంపేట,మన టిడిపి,మన చమర్తి అని జై కొడుతున్నారని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు, మార్కెట్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు,రవికుమార్ నాయుడు,గజ్జల నరసింహారెడ్డి, రాజశేఖర్ యాదవ్,పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి, ఒంటిమిట్ట ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, సింగల్ విండో డైరెక్టర్ పరశు రాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నరసింహస్వామికి మొక్కులు చెల్లించిన అతికారి కృష్ణ



రాజంపేట మే 9(మనం న్యూస్) రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు ఇంచార్జ్ అతికారి కృష్ణ రాజంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ భువనగిరి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని జనసేన పార్టీ అధినాయకులు ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంధ్ర రాష్ట్రానికి సుపరిపాలన అందించాలని తద్భాగంలో రాజంపేట నియోజక వర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజంపేట నియోజకవర్గ అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని భువనగిరి లక్ష్మీనరసింహస్వామిని ముక్కుకొని స్వామివారి ఆశీర్వచనాలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం గ్రామ ధర్మకర్తలు మరియు గ్రామ యువకులు కలిసి అతికారి కృష్ణకి శాలువా పూలమాలలతో ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పల్లి గ్రామ పెద్దలు యువకులు ధర్మకర్తలు మరియు గ్రామ ప్రజలందరూ విరివిగా పాల్గొన్నారు.





## స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం: జనసేన నేత యల్లటూరు







రాజంపేట. మే.9 (మనం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధంగా ఉన్నట్లు రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు తెలియజేశారు. తిరుపతి కేంద్రంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలు, డీ లిమిటేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆరని శ్రీనివాసులు, టి.సి వరుణ్ ల సమక్షంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొని స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని, రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరాయంగా పనిచేసి గెలిపించు కుంటామని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంది

జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ







రాజంపేట మే 9(మనం న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన పార్టీ సిద్ధంగా ఉందని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. జనసేన పార్టీ అధిష్ఠానం మేరకు తిరుపతి బిందు కేంద్రంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ నాయకులతో సమావేశమైన స్థానిక సంస్థల ఎన్నికలు, డీ లిమిటేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆరని శ్రీనివాసులు, టిసి వరుణ్ గార్ల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా, సిద్ధంగా ఉందని మా అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరాయంగా పనిచేసి మా అభ్యర్థులను గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. ఈ సారి వచ్చే సర్పంచ్ మరియు ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు మున్సిపాలిటీ ఎన్నికలలో సత్తా చాటి విజయం సాధిస్తాము అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాజంపేట నుండి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కడప-చెన్నై జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్

### సీతారాంపేట బ్రిడ్జ్‌పై సాంకేతిక లోపంతో ఆగిపోయిన లారీ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

పుల్లంపేట మే 9 మనం న్యూస్: కడప–చెన్నై జాతీయ ప్రధాన రహదారిపై సీతారాంపేట బ్రిడ్జ్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సాంకేతిక లోపంతో ఒక భారీ లారీ బ్రిడ్జి పైన రహదారి మధ్యలో ఆగిపోవడంతో రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లారీ అకస్మాత్తుగా పనిచేయకపోవడంతో చెన్నై వైపు వెళ్తున్న భారీ వాహనాలు, ప్రయాణికుల వాహనాలు దీర్ఘ క్యూలలో నిలిచిపోయి తీవ్ర అసౌకర్యానికి గురయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై చిన్న రెడ్డప్ప వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించే చర్యలు చేపట్టారు. పోలీసులు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం జేసీబీ సహాయంతో నిలిచిపోయిన లారీని రహదారి అంచుకు తరలించి, ట్రాఫిక్‌కు అడ్డంకులు తొలగించారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో కొద్ది సేపట్లో ట్రాఫిక్ సమస్య పూర్తిగా పరిష్కారమై, వాహనాల రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన బోలా శంకర్ సేవా సమితి సభ్యులు




రైల్వేకోడూరు, మే 09, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక బాలికోనత పాఠశాల వద్ద బిక్షాటన చేసుకుంటూ మృతి చెందిన ఓ అనాధ శవానికి బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు పట్టణ ప్రాంతంలో చిట్వేల్ రోడ్ లో ఉన్న గర్ల్స్ హై స్కూల్ వద్ద ఉన్న ఫుట్ పాత్ పై గుర్తుతెలియని మృతదేహం ఉందని సమాచారం అందుకున్న మేము మా బోలా శంకర్ సేవా సమితి ద్వారా స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించి అనాధ శవానికి అంత్యక్రియలు జరిగిందని తెలియజేస్తూ, ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు మా సేవా సమిత్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని తద్వారా ప్రజలలో సహాయం చేసే గుణం మరింత మెరుగయ్యేలా దోహదపడుతుందని తెలియజేశారు. బోలా శంకర్ సేవాసమితి సభ్యులు సిహెచ్ రమేష్, కోడూరు మాజీ సర్పంచ్ బుడిగి శివయ్య, యనమల రత్నయ్య, మందల ప్రమోద్, వడ్డీ సుమన్, అంబులెన్స్ నిర్వాహకులు ఉదయ్ పాల్గొని అంత్యక్రియలు నిర్వహించారు.

## చిట్వేల్ విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి కెవి.ఎన్ కుమార్





చిట్వేలి మే 9 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రామిశెట్టి కుశాల్ అనే విద్యార్థిని జాతీయ స్థాయి యువికా –2026 ప్రోగ్రాం ఎంపికైన సందర్భంగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎస్.కుమార్ అభినందించడం జరిగింది. శుక్రవారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, సీఎంవో సురేష్, డిప్యూటీ డీఈఓ మరియు సూపరిండెంట్ దేవరాజ్, రైల్వేకోడూరు పట్టణమునందు విద్యార్థుల నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు. వారి పర్యటనలో భాగంగా చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన ఇస్రో యువిక – 2026 కార్యశాలకు ఎంపికైన యంగ్ సైంటిస్ట్ విద్యార్థి రామిశెట్టి కుశల్ మరియు గైడ్ టీచర్ ఏ శివ నారాయణ గౌడ్ లను అభినందించారు. గతంలో రామిశెట్టి కుశల్ సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ మరియు సమగ్ర సైన్స్ మహోత్సవ కాంపిటీషన్స్ కార్యక్రమాల్లోనూ రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గ రాజు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు



ముద్దనూరు, మే, 09, (మనం న్యూస్): కడప తాడిపత్రి ప్రధాన రహదారి లోని ఉమ్మారెడ్డి పల్లె గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొని ఇరువురి వ్యక్తులకు కాళ్లు విరిగిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు అనంతపురం జిల్లా పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన మదన్ కుమార్(32), మహాలక్ష్మి(28), 8 సంవత్సరాల సిద్ధార్థ తో కలిసి సొంత పని నిమిత్తం కడప పట్టణానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి కాళ్లు విరగగా, బాలునికి స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు. హుటాహుటిన 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.






# ప్రొద్దుటూరులోని కొర్రపాడు రోడ్డు విస్తరణకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన

ప్రొద్దుటూరు మే 9 మనంన్యూస్: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి రూ.5.34 కోట్ల పనులకు శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ పరిపాలన విధ్వంసం తో మొదలైంది. కూటమి ప్రభుత్వ పాలన అభివృద్ధితో మెదలైంది. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి. కూటమి వచ్చిన 9నెలల్లోనే 1080కోట్లతో గుంతలేని రాష్ట్రంగా మార్చాం, వైసీపీ ప్రభుత్వం లో ఆర్ అండ్ బీ శాఖను జగన్ నిర్వీర్యం చేసి పరిశ్రమలు పారిపోయేలా చేశాడు. తాము అధికారంలోకి వస్తే జైళ్లలో వేస్తాం అంటూ ఇప్పటికీ పరిశ్రమలు రాకుండా జగన్ బెదిరిస్తున్నారు. జైళ్లలో ఉండే జగన్ జైళ్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నంద్యాల కొండారెడ్డి, సీఎం సురేష్ నాయుడు, అసం రఘురామిరెడ్డి, మహేష్ రెడ్డి, వైఎస్ జబీవుల్లా, కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి, నల్లబోతుల నాగరాజు, గంట వెంకటేశ్వర్లు, చల్ల రాజగోపాల్, తెలుగుదేనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఏపీఎండీసీ సంస్థను పరిరక్షించాలి

**బల్క్ టెండర్ పై న్యాయ విచారణ చేయాలి. అవుట్ సోర్సింగ్ & ట్రైనీ కార్మికులను పర్మినెంట్ చేయాలి**





రైల్వేకోడూరు, మే 09, మనంన్యూస్: తిరుపతి జిల్లా,రైల్వే కోడూరు సీఐటీయూ మండల కార్యదర్శి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి పంపుటకు సమస్యలపైన సంతకాలు సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ నాయకులు జి.బాలసుబ్రమణ్యం, సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు రేకులకుంట వెంకటేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏపీఎండీసీ బెరైటీస్ ఘనులు ఈ ప్రాతంలో ఉండటం చాలా గొప్ప విషయము అని చెప్పారు,అయితే అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఈ ప్రాతంలో ఉన్న వారి పరిస్థితి తయారైందని దీనికి కారణం ప్రభుత్వమే అని వారు అన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ఏపీఎండీసి సంస్థను నష్టాల ఊబిలోకి తీసుకుని వచ్చి ఈ ప్రాంత అభివృద్ధిని మరియు ఏపీఎండీసీలో పని చేస్తున్న కార్మికుల భవిష్యత్తు కుదువపెట్టారని, గత సంవత్సరం లో ఏపీఎండీసీ సంస్థలో 60 లక్షల సి డ డి బల్క్ టెండర్ అని పిలిచి, 1680 రూపాయలు ఉన్న రేటును 1180 రూపాయలకు అనగా సుమారు 500 రూపాయలు రాయి రేటు తగ్గించి ఒకే కంపెనీ అర్హత సాధించెలా చేసి లోపాయి కారి ఒప్పందంతో ఈ టెండర్ ఆ కంపెనీకి కట్టబెట్టినదాని వలన సంస్థ ఆదాయానికి కొన్ని వందల కోట్ల నష్టం వచ్చి కొట్టుమిట్టాడుతుంది. దీనివలన సంస్థ నష్టాల్లోకి వెళ్తుందని సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలకు నాంది పలికామని,దీనిలో భాగంగానే ఏపీఎండీసీ సంస్థను పరిరక్షించాలని, అందులో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, బల్క్ టెండర్ రద్దు చేయాలని, న్యాయ విచారణ చేయాలని, బాధ్యులపై చర్య తీసుకోవాలని, బేరైటీస్ పౌడర్ ను మాత్రమే ఏగుమతి చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే డిమాండ్‌తో రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఉన్న ప్రజలను, కార్మికులను, రైతులను ఈ ఉద్యమంలో భాగం చేస్తూ సంతకాలు సేకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పంపుటకు సంతకాలు సేకరణ కార్యక్రమం ను ఈరోజు ప్రారంభం చేయడం జరిగినది అని వాళ్ళు తెలిపారు ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళ మణి,యస్ యఫ్ ఐ జిల్లా నాయకులు లతీఫ్,కార్తీక్,విఓఏ సంఘం నాయకులు ఆనంద్,నాగవేణి అంగన్వాడీ నాయకురాలు సౌందర్య హాజరయ్యారు.

# శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా రక్షణా చర్యలు చేపడుతున్నాం

**అల్లర్లకు కారణమైన భాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం – జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే విశ్వనాథ్**






మనం న్యూస్ కడప, మే 9 : జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా.. గట్టి భద్రతా, రక్షణా చర్యలను పటిష్టం చేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. కడప నగరంలోని అల్మాస్ పేట సర్కిల్లో శనివారం ఉదయం చోటు చేసుకున్న అల్లర్ల నేపథ్యంలో రాత్రి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కేవిశ్వనాథ్, జెసి డా. నిధిమీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆకొంతమంది అసాంఘిక దుష్టశక్తుల ప్రభావం వల్లనే సల్మాన్ పేటలో అల్లర్లు చోటు చేసుకున్నాయని, మత సామరస్యానికి ప్రతీక అయిన కడప నగరాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం యాదృచ్ఛికంగా జరిగినవి అన్నారు. ప్రజలను వెంటనే ప్రభావితం చేసే.. సోషల్ మీడియా ద్వారా కొంత అవాస్తవ ప్రచారం ప్రజల్లోకి వెళుతోందని వాస్తవాలను అందించేలా సామాజిక మాధ్యమాలు ఉండాలి తప్ప.. ప్రజలను భయగోలిపేలా, రెచ్చగొట్టేలా వుండకూడదన్నారు. సోషల్ మీడియాపై కూడా పూర్తిస్థాయి నిఘా ఉంచుతామన్నారు. చిన్నపాటి సున్నితమైన అంశాలు మత పరమైన మనోభావలను దెబ్బతీసేలా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం.. కడప నగర శాంతికి ఒక కళంకం లాంటిది అన్నారు. సంఘటన సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి గట్టి భద్రతా చర్యలను చేపట్టిందన్నారు. అల్లర్లను అణచి వేసే ప్రయత్నంలో రక్షణా దళ సిబ్బంది కూడా కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విగాదం కలగంచకుండా ప్రశాంత వాతావరణము జిల్లాలో కల్పించే విధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రక్షణ చర్యలను ఏర్పాటు చేశామన్నారు. అల్లర్లకు కారణమైన వాటిపై చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తావులేకుండా చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసి.. అల్లర్ల ప్రభావం, ఉనికి ఎక్కడా కనిపించకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు సమైఖ్య భావంతో నడిచేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్,ఎస్పీలు తెలిపారు. జిల్లా, నగర ప్రజలకు ఎలాంటి శాంతికి విగాధం లేకుండా జిల్లా అధికార, పోలీసు యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : తెదేపా ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు









రాజంపేట.మే.9 (మనం న్యూస్ ) : ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ వీధి బాట"కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం రాజంపేట పట్టణం,సాతపల్లె 10వ వార్డు నందు పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ వీధి బాట కార్యక్రమాన్ని జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా వార్డు నందు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,సమస్యలను పరిగణనలోకి తీసుకుని వీధి బాట కార్యక్రమం ద్వారా చమర్తి స్వయంగా ఇంటింటికి తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలియజేశారు. డ్రైనేజీ,రోడ్లు,విద్యుత్ దీపాలు,కరెంట్ పోల్స్,మంచినీరు వంటి మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలియజేశారు. ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా వార్డుల నందు పర్యటిస్తున్నామని,కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షేత్రీయ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మాజీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సి. సుధాకర్,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,కౌన్సిలర్ చంద్రమౌళి గుగ్గిళ్ళ,మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మందా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం కమ్యూనిస్టులు నిరంతరంగా అండగా ఉంటాం



పుల్లంపేట మే 9 మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజల సంక్షేమం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కమ్యూనిస్టులు తోడు ఉంటారని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఓబులవారిపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల పార్టీ కార్యదర్శి చింతలపూడి నాగమ్మ అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం పార్టీలు ఎప్పుడు అనుక్షణం రాత్రి అనక పగలు అనకా ప్రజల సమస్యల కోసం నిరుపేదలైనటువంటి బడుగు బలహీన వర్గాల వారి కోసం అనునిత్యం పోరాటాలు చేస్తూ వారి సమస్యలు పోరాటాల ద్వారా పరిష్కారం చేస్తున్నటువంటి పార్టీలు సిపిఐ సిపిఎం కొంతమంది నాయకులు కమ్యూనిజం ఎక్కడ అనేదానికి నిదర్శనం పార్టీల మీద బురద జల్లుతూ కమ్యూనిజం ఎక్కడ ఉంది అనే వాళ్లకు తమిళనాడులో రాజకీయం చూడం టీవీకే దళపతి విజయ్ 108 ఎమ్మెల్యే సీట్లు గెలిచినప్పటికీ మ్యాజిక్ ఫిగర్ లేదని118 మ్యాజిక్ ఫిగర్ ఉంటేనే సీఎం పదవికి అర్హులని గవర్నర్ చెప్పారని ఈ ప్రకారం దళపతి విజయ్ కమ్యూనిస్టు పార్టీలకు మంత్రి పదవులు ఇస్తామని పలుసార్లు కబురంపిన కూడా కమ్యూనిస్టులు తమకు మంత్రి పదవులు వద్దని పరిపాలన పేదల కోసం బడుగు బలహీన వర్గాల వారి కోసం పరిపాలన చేయండి అని సిపిఐ సిపిఎం ఎమ్మెల్యే సీట్లను మాత్రమే మీకు మద్దతు ఇస్తామని చెప్పినటువంటి సిపిఐ సిపిఎం పార్టీలు పదవులు ఆశించకుండా రాష్ట్ర ప్రజల కోసం మంచి చేయాలని కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ ఆశిస్తూ ఉంటామని నిత్యం ప్రజల కోసమే పనిచేస్తారు గుర్తుంచుకోవాలని ఓబులవారిపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చింతలపూడి నాగమ్మ అన్నారు

## ఏబిఏపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రాచూరి మురళీధర్, తేజం రవి చంద్ర ప్రసాద్




రాజంపేట మనంన్యూస్ మే 9: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జిల్లా అధ్యక్షునిగా రాచురి మురళీధర్‌ని ఎన్నుకున్నట్లు ఏబిఏపి జాతీయ సలహాదారుడు ఏనుగుల బాలాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక అన్నమాచార్య అకాడమీ స్కూల్ నందు జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలలో ఎన్నికల అధికారిగా తమిళనాడు నుండి ఎ.మణి, ఎన్నికల పరిశీలకుడుగా నెల్లూరు నుండి చీ. రంగరాజు పాల్గొని ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో సభ్యులు ఏకగ్రీవంగా నందలూరుకి చెందిన రాచూరి మురళీధర్, కార్యదర్శిగా రాజంపేటకు చెందిన తేజం రవి చంద్ర ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏబిఏపి విధివిదనాలు, సేవ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ూదీూా రాష్ట్ర జాయిన్ సెక్రటరీ తోట శివ శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోయ మోహన్,జిల్లా కార్యవర్గ సభ్యుడు ముమ్మడిశెట్టి సుధాకర్, కొమ్మాన రవీంద్రరెడ్డి, మాడపూరి కార్తీక్, ఆర్ల నాగార్జున, గుండ్లురు సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల కమిషనర్ దంపతులు

తిరుచానూరు, మనం న్యూస్ తిరుపతి – తిరుమల రెండు రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు శనివారం తిరుచానూ రులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వ చనం అందించగా, ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "కుటుంబ ఓటర్లందరికీ ఇది ఒక కొత్త దినం. విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు ఇది నూతన ఆరంభంగా భావిస్తున్నాను. ప్రతి ఓటరు ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వామి కావాలి," అని ఆయన పేర్కొన్నారు.

## బిజెపిలో చేరిన వైసిపి నేత చొప్పా వెంకటరెడ్డి





రాజంపేట, మనం న్యూస్ మే 9: రాజంపేట మండలం హెచ్. కొత్తపల్లెకు చెందిన మన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు, క్రషర్ యజమాని, ఆయన అన్న లక్ష్మీకర్ రెడ్డి, వారి అనుచరులు బిజెపి పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు,మాజీమంత్రి ఆదినారాయణరెడ్డి సమక్షంలో విజయవాడలో శుక్రవారం వీరు బిజెపితీర్థం పుచ్చుకున్నారు. చొప్పావెంకటరెడ్డి రాజంపేటమాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి సన్నిహితులు. వెంకట్ రెడ్డి తల్లి హెచ్ కొత్తపల్లి మాజీ సర్పంచ్‌గా పనిచేశారు. రాజంపేట ప్రాంతానికి చెందిన బలమైన నేత చొప్పా వెంకటరెడ్డి రాకతో బిజెపి బలం పుంజుకోనుంది. వైసీపీ ఒక బలమైన నేతను కోల్పోయి డీలా పడింది. చొప్పా వెంకటరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంలో బిజెపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు కీలకంగా వ్యవహరించారు.

## ఉప్పరపల్లిలో కారు బీభత్సం:తప్పిన పెను ప్రమాదం






సిద్ధవటం మే 9(మనం న్యూస్) సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే. కడప నుంచి పుత్తూరుకు వెళ్తున్న కారు డ్రైవర్ నిద్ర మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఆటోను, బైక్ను ఢీకొనడం జరిగింది ఈ ఘటనలో ఆటో, బైక్, కారు నుజ్జు నుజ్జయ్యాయి. కాగా కారులో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. గుత్తి నుండి పుత్తూరుకు అస్తాఫ్ అను వ్యక్తి అతనికి కాలు విరిగినందున కట్టు కట్టించుకు నేందుకుగాన కారులో వెళుతుండగా, కారు ను డ్రైవర్ స్పీడ్ గా నిద్రమత్తులో కన్ను అంటించడంతో నేరస్థలం వద్ద పార్కింగ్ చేయబడిన ఆటో ను మరియు స్కూటీని తగిలించడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

కారులో మొత్తం 5 మంది వ్యక్తులు ఉండినారు. గాయపడిన ఇద్దరినీ 108 అంబులెన్స్ నందు చికిత్స కొరకు కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించడం అయినది. స్థానిక పోలీసు వారు, హైవే పెట్రోల్ పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు . సిద్ధవటం ఎస్సై పోకల హారిక దర్యాప్తు చేస్తున్నారు.

## పురాతనమైన గుహలో... ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన వస్త్రం ..!

**అమెరికా :** అమెరికాలోని ఒరెగాన్ ఎడారి ప్రాంతంలో లభించిన ఒక చిన్న వస్తువు, ఉత్తర అమెరికాలో ఆదిమానవుల జీవనశైలి గురించి మనం ఇప్పటివరకు అనుకున్న అభిప్రాయాలను పూర్తిగా మార్చేస్తోంది. సుమారు 12,400 ఏళ్ల క్రితం నాటి ఒక చిన్న ఎల్క్ (ఒక రకమైన జింక) చర్మపు ముక్క, అది కూడా దారపు కుట్లుతో కూడి ఉండటం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పురావస్తు శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరుస్తోంది.
ఈజిప్టు పిరమిడ్ల కంటే కూగర్ మౌంటైన్ గుహలో లభించిన ఈ చర్మపు ముక్క కేవలం ఒక అతుకు మాత్రమే కాదు. మొక్కల నారతో తయారు చేసిన దారంతో రెండు చర్మపు ముక్కలను కలిపి కుట్టినట్లు ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు, చాలా పద్ధతిగా, నైపుణ్యంతో చేసిన పని. ఈ కాలంలోనే మానవులు సూదులు (ఎముకలతో చేసినవి) వాడటం, దుస్తులను శరీరానికి నప్పేలా కుట్టుకోవడం ప్రారంభించారని ఇది నిరూపిస్తోంది.
ఈ అన్వేషణ ద్వారా ఆదిమానవుల గురించి కొన్ని కీలక విషయాలు బయటపడ్డాయి. చర్మాన్ని శుభ్రం చేయడం, దానిని ప్రాసెస్ చేయడం, ఆపై నారతో కుట్టడం అనేది ఒక పెద్ద ప్రక్రియ. ఇది వారి దగ్గర ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనం. మంచు యుగపు చలి నుంచి రక్షణ పొందడానికి కేవలం చర్మాలను చుట్టుకోవడం



కంటే, శరీరానికి సరిపోయేలా కుట్టుకోవడం వల్ల వేడి ఎక్కువగా ఉంటుందని వారు గ్రహించారు. కుట్టు విధానంలో లేదా డిజైన్లలో ఉండే తేడాలు వారి సమూహానికి లేదా హోదాకు గుర్తింపుగా కూడా ఉండి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు.
ఒరెగాన్‌లోని ఎడారి గుహల్లో ఉండే పొడి గాలి కారణంగా వేల ఏళ్ల నాటి సేంద్రియ వస్తువులు పాడవకుండా భద్రంగా ఉన్నాయి. కేవలం రాతి పనిముట్లే కాకుండా, బుట్టలు అల్లడం, దారాలు తయారు చేయడం వంటి పనుల్లో కూడా ఆనాటి మానవులు దిట్ట అని ఈ గుహలు చాటిచెబుతున్నాయి. ఈ ప్రాంతంలో లభించిన ఆధారాలు ఉత్తర అమెరికాలో మానవ ఉనికిని మనం ఊహించిన దానికంటే వేల ఏళ్లు వెనక్కి తీసుకెళుతున్నాయి.